## పాలి సెట్‌కు పకడ్బందీ చర్యలు :సీపీ


సీపీ సాయి చైతన్య

వినాయక్‌నగర్, మే11: జిల్లాలో ఈనెల 13న నిర్వహించనున్న పాలి టెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్టుకు – 2025కు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించనున్న 16 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరిసర ప్రాంతాల్లో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుమి కూడరాదని సూచించారు. నిషేధిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరగకూడదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మూసి ఉంచాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

## గాయపడిన ఓ వ్యక్తిని దవాఖానకు తరలింపు

ఇందల్వాయి, మే 11: మండలంలోని చంద్రాయన్‌పల్లి అటవీ ప్రాంతంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం బైక్‌పై వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. అదే రూట్లో వెళ్తున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి క్షతగాత్రుడిని చూసి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి జిల్లా దవాఖానకు తరలించారు.

## కార్యవర్గం ఎన్నిక


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖలీల్‌వాడి, మే 11: నగరంలోని ఎన్ఆర్ భవన్ కోటగల్లీ ఆఫీస్‌లో అరుణోదయ జిల్లా ముఖ్యుల సమావేశం నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ హాజరై మాట్లాడారు. అనంతరం తాత్కాలిక అరుణోదయ కళాకారుల అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కన్వీనర్‌గా కె.గంగాధర్, సభ్యులుగా మురళి, రమేశ్, చరణ్, రాజన్న, గంగాధర్ ఎన్నికయ్యారు. సమావేశంలో గోదావరి, సంధ్య, గంగాధర్, సీతారాంకుమార్, రాజన్న, నారాయణ పాల్గొన్నారు.

## తోట రాజశేఖర్ రాష్ట్రపతి అవార్డు

- రేపు ఢిల్లీలో ప్రదానం

ఖలీల్‌వాడి మే 11: జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్‌ని రాష్ట్ర పతి అవార్డు వరిచింది. ఈనెల 13న ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకోనున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు అభినందించారు. 2023–24వ సంవత్సరానికి గాను ఈవార్డుకు ఎంపికయ్యారు. దీంతో రెడ్ క్రాస్‌కు రెండో సారి రాష్ట్రపతి అవార్డు లభించినందున రెడ్ క్రాస్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Royyala Naresh S/o. Royyala Mutthenna, Age 40 Yrs, Occ: Business, R/o.H.No.2-65/37, Laxmapur (V), Jakranpally (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF PROPERTY**

The Existing R.C.C. Roofed House Bearing G.P. No.2-65/37 admeasuring total site area: 1225.00 Sq.Fts or 136.11 Sq.yds or 113.80 Sq.Mts, and R.C.C. Roofed Built-up area: 560.00 Sq.fts, situated at Lakshmapoor Village of Jakranpally Mandal, Grampan chayath: Lakshmapoor, Mandal Parishad Jakranpally, District and Zilla Parishad: Nizamabad, Registration District Nizamabad and Registration Sub-District Armoor.
**Bounded as below: North:** B.T. Road, **South:** Tin Shed of Srinivas, **East**: Open place of Srinivas **West:** Road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Raidi Rajeshwar S/o. Raidi Rajanna, Age 40 Yrs, Occ: Business, R/o. H.No.7-72, Mothe (V), Velpur (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Raidi Lahari W/o. Raidi Rajeshwar. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF PROPERTY**

The Open Place Lies in Survey No.468, Property Situated at Mothe Village, Velpur Mandal, District Nizamabad, Grampan chayath: Mothe, Mandal Parishad: Velpur, District and Zilla Parishad Nizamabad, Registration District Nizamabad and Registrartion Sub District: Bheemgal
**Under Gift Deed Area:** Admeasuring total site area: 10,890.00 Sq.Fts, (Or) 1210.00 Sq.Yrds (Or) 1012.08 Sq.Mtrs.,
**As Bounded by: North:**House of Kummari Chinna Rajanna, **South:** Open Place of Kummari Bejjarapu Gangadhar, **East**: Open Place of Raidi Lahari and Raidi Rajeshwar, **West:** G.P.Road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**PASSPORT LOST**

★నేను మొహమ్మద్ ఫజాలుద్దీన్ తండ్రి మొహమ్మద్ ఫక్రుద్దీన్ ని॥ ఇ.నెం. 2-11, కోర్పోల్ గ్రామము, మం॥ లింగంపేట్, జి॥ కామారెడ్డి, నా యొక్క పాస్‌పోర్ట్ నెం.M9074174 తేది: 04.03.2025 రోజున నా యొక్క పాస్‌పోర్ట్ నా గ్రామమైన కార్పోల్‌లో ఇంట్లో వెతికి చూడగా ఎక్కడ కనబడుటలేదు. కావున నా యొక్క పాస్‌పోర్ట్ ఎంక్వైరీ చేసి ఇప్పించగలరని మనవి.
NTZ-338619

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# అమర జవాన్‌కు నివాళి



అమర జవాన్‌కు నివాళులర్పిస్తున్న యువకుల

కంఠేశ్వర్, మే 11: సారంగాపూర్ శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అమర జవాన్ మురళి నాయక్‌కు నివాళులర్పించారు. దేశం కోసం యుద్ధంలో పోరాడుతూ ఆయన వీరమరణం పొందడం బాధాకరమని యువత భావోద్వేగానికి గురయ్యారు.

**హనుమాన్ ఆలయంలో పూజలు**

సారంగాపూర్, మే 11: మండలంలోని సారంగాపూర్ హనుమాన్ ఆలయంలో ఆదివారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పూజలు నిర్వహించారు. ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని, దేశ సైనికులు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామిని వేడుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇరు దేశాలకు సంబంధించిన సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆయన వెంట పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి పాల్గొన్నారు.

## 14న ఆలయంలో వేలం

సారంగాపూర్, మే 11: మాధవ్‌నగర్ సాయి బాబా ఆలయంలో వివిధ వస్తువులు విక్రయించే దుకాణాలకు ఈనెల 14న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీరాంరవీందర్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. పంచలోహపు ఉంగరాలు, స్వీట్ బండి ద్వారా స్వీట్లు విక్రయించుకునేందుకు ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలం ఉంటుందని, ఆసక్తి ఉన్న వ్యాపారులు పాల్గొనాలని కోరారు.

## రెండు బైకులు ఢీ.. ఇరు వర్గాల మధ్య ఘర్షణ


గొడవపడుతున్న రెండు గ్రామాల ప్రజలు

వర్ని, మే 11: మండల కేంద్రంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు వర్ని మండల కేంద్రంలో అంతాపూర్, తగిలేపల్లి గ్రామాలకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీ కొనగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. వారి మధ్య మాటామాట పెరిగి రెండు గ్రామాల ప్రజల ఘర్షణకు దారితీసింది. సుమారు గంటన్నర గంటల పాటు గొడవ కొనసాగింది. డయల్ 100కు, పోలీసులకు ఫోన్ చేసినా స్పందించలేదని స్థానికులు మండిపడ్డారు. మండల కేంద్రంలో సుమారు 200 మంది రెండు వర్గాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నా పోలీసులు స్పందించలేదని స్థానికులు తెలిపారు.

## 20న సమ్మెను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్, జిల్లా ఇన్‌చార్జి ప్రభాకర్

ఖలీల్‌వాడి, మే 11: ఈనెల 20న నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర కన్వీనర్, జిల్లా ఇన్‌చార్జి ప్రభాకర్ కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం కంజర భూమయ్య అధ్యక్షతన నగరంలోని ఏఆర్ భవన్‌లో నిర్వహించారు. రాష్ట్ర కన్వీనర్, జిల్లా ఇన్‌చార్జి ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు అప్పజెప్పటానికి గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, ఈ విధానాలకు నిరసనగా రైతులు 16 నెలలు ఢిల్లీ సరిహద్దుల్లో నిరసనలు తెలిపారని అన్నారు. దీంతో కేంద్రం నల్ల చట్టాలను రద్దు చేస్తున్నానని చెప్పి ఉద్యమకారులకు హామీ ఇచ్చి నేటికీ అమలు చేయడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్‌కేఎం జిల్లా నాయకులు రాజన్న, బాబన్న, గంగాధర్, సురేశ్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేకుండా.. అందాల పోటీలా..



మాట్లాడుతున్న ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పిట్ల రమ

సిరికొండ, మే 11: ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించడం సరికాదని ప్రగతిశీల మహిళా సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పిట్ల రమ అన్నారు. మండలంలోని గడ్కోల్‌లో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు గాలికి వదిలేసి అందాల పోటీలు నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అందాల పోటీలను రద్దు చేయాలని హైదరాబాద్‌లో నిరసన తెలిపిన ప్రగతిశీల మహిళా సంఘం నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పుష్పలత, ఉపాధ్యక్షురాలు గంగామణి, భీమ్‌గల్ ఏరియా కార్యదర్శి లావణ్య, సుశీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


ధర్మారం(బి) పాఠశాలలో విద్యార్థినిని సన్మానిస్తున్న ముదిరాజ్ యూత్


ఘన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామ యువత

# విద్యార్థులకు అభినందన


పోతంగల్‌లో విద్యార్థిని సన్మానిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి/పోతంగల్, మే 11: డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ముదిరాజ్ కాలనీ విద్యార్థులు విద్యార్థులు ఇట్టమైన శ్రీనాథ్, శివకార్తీక్, లోకేశ్, హేమంత్, శృతి, సాత్వికను యంగ్ ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు.
డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన స్వాతిని గ్రామంలోని యువకులు అభినందించారు. విద్యార్థికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఫిరోజ్‌ఖాన్, దర్శన్, సతీశ్, హరీశ్ పాల్గొన్నారు.
పోతంగల్ మండల కేంద్రానికి చెందిన గైక్వాడ్ లక్ష్మి– లాలు దంపతుల కుమార్తె రితిక టెన్త్‌లో 546 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పోతంగల్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు విద్యార్థిని రీతికతో పాటు ఆమె తల్లిదండ్రులను మండల కేంద్రంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాగయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లకు బానిసలు కావొద్దు



శిక్షణ తరగతులకు వచ్చిన విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎంఈవో రమేశ్‌కుమార్

ధర్పల్లి, మే 11: వేసవి సెలవులు ప్రారంభమైనందున బయట ఎండలో తిరిగి ఆరోగ్యం పాడు చేసుకోకుండా, సెలఫోన్లకు బానిసలు కాకుండా వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రమేశ్‌కుమార్ అన్నారు. ఆదివారం నిర్వహించిన యోగా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరానికి వస్తున్న సుమారు 70 మంది విద్యార్థులకు కరాటే, యోగా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, నృత్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలతిపారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు బ్రహ్మకుమారి రేణుక ఆధ్వర్యంలో యోగా, ధ్యానం కూడా నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఎంఐఎస్ కోఆర్డినేటర్ చిన్నారెడ్డి, సీఆర్‌పీ రవికుమార్, మెడిటేషన్ ఇన్‌స్ట్రక్టర్ బ్రహ్మకుమారి రేణుక, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లిలో సమ్మేళనంలో పాల్గొన్న 1995–96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు




కమ్మర్‌పల్లిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న 2000–2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

## పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవీపేట/మోర్తాడ్/నందిపేట్/ఏర్గట్ల/ వేల్పూర్, మే 11: చిన్ననాడు కలిసి చదువుకున్న వారు ఆదివారం ఒక్కచోట కలుసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నవీపేట మాధవ విద్యానికేతన్‌లో 1999–2000 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు, కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995–96 బ్యాచ్, 2000–2001 బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. నందిపేట్‌లోని నంది ప్రగతి హైస్కూల్‌కు చెందిన 1999–2000 బ్యాచ్, ఏర్గట్ల మండలం తొర్తి ఉన్నత పాఠశాల 2008–09 బ్యాచ్, వేల్పూర్ జడ్పీహెచ్ఎస్ 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.


వేల్పూర్ జడ్పీహెచ్ఎస్ 1999–2000 బ్యాచ్ విద్యార్థులు


తొర్తి ఉన్నత పాఠశాల 2008–09 బ్యాచ్ విద్యార్థులు


నవీపేట మాధవ విద్యానికేతన్‌లో 1999–2000 బ్యాచ్ విద్యార్థులు


నందిపేట్‌లో నంది ప్రగతి హైస్కూల్‌కు చెందిన 1999–2000 బ్యాచ్ విద్యార్థులు

## అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఆర్మూర్‌టౌన్, మే11: అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆర్మూర్‌లో ఆదివారం చోటుచేసుకొన్నది. ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మూర్ పట్టణంలోని రాజారాంనగర్ కాలనీలో నివాసముండే గుండ్ల ప్రవీణ్(35)కు వ్యాపారంలో నష్టం రావడంతో అప్పులు బాగా పెరిగిపోయాయి. శనివారం సాయంత్రం బయటకి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బయట వెతకగా, ఆదివారం ఉదయం 7గంటల సమయంలో రాజారాంనగర్ కాలనీలో ఉన్న శ్మశాన వాటికలో చెట్టుకు ఉరేసుకొని కనిపించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నందిపేట్, మే 11 : మండలంలోని చీంరాజ్‌పల్లి గ్రామశివారులో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై చిరంజీవి ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మూడు రోజుల క్రితం వడదెబ్బతో మృతి చెంది ఉండవచ్చని, ఒంటిపై బ్లూ కలర్ జీన్స్‌ప్యాంట్, కాఫీ రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి శవాన్ని తరలించామని, మృతదేహాన్ని గుర్తించినవారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై సూచించారు.

## ఎస్సారెస్పీలో 11.125టీఎంసీల నీరు

మోర్తాడ్, మే 11 : శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు ఎగువ నుంచి ఎటువంటి వరద లేకపోవడంతో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతున్నది. ఆదివారం ప్రాజెక్ట్‌లో కేవలం 11.125టీఎంసీల నీరుమాత్రమే ఉన్నది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1060.60అడుగులు(11.125టీఎంసీలు) నీటి నిల్వ ఉన్నది. కాకతీయ కాలువకు 100 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, 359 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వెళ్తున్నది.

## సమ్మర్ క్యాంప్ రెండో రోజు శిక్షణ

బాల్కొండ, మే 11 : సమ్మర్ క్యాంపులో భాగంగా రెండో రోజు శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్, యోగా, ధ్యానం, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చామని ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యోగా మాస్టర్లు అశోక్, రాజేందర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్చర్ శ్రీనివాస్, ఆర్ట్ డ్రాయింగ్ మాస్టర్ హరీశ్ పాల్గొన్నారు.

**పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య..**

మోర్తాడ్, మే 11 : మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శనివారం ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాలకు రెండో రోజు ఆదివారం విద్యార్థుల సంఖ్య పెరిగింది. కమ్మర్‌పల్లిలో 90 మంది విద్యార్థులు శిక్షణకు హాజరవ్వగా, మోర్తాడ్‌లో శనివారం 30 మంది ఆదివారం 70 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో సమ్మిరెడ్డి తెలిపారు.

**నైపుణ్యాలు పెంపొందించుకోవాలి..**

ఆర్మూర్‌టౌన్, మే 11: సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రాజగంగారాం విద్యార్థులకు తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సమ్మర్ క్యాంపును ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి సెలవులను వృథా చేసుకోకుండా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆర్మూర్‌టౌన్, మే 11: ఆర్మూర్ పట్టణంలోని విశాఖ కాలనీలో రమా సత్యనారాయణ స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్త చెదారం తొలగించామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రశాంత్, విశాంత్, రాజ్ కుమార్, భోజన్న, గంగారాం, కృష్ణ వర్ధన్, మధుసూదన్, ఆదిత్య, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరి రిమాండ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నార్త్ మండల సీఐ

మాక్లూర్, మే 11 : మండలంలోని కల్లెడి తండా గ్రామానికి చెందిన గుగులోత్ శంకర్ (60) హత్య కేసులో ఇద్దరిని రిమాండ్ చేసినట్లు నార్త్ మండల సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తండాకు చెందిన గుగులోత్ శంకర్ మొదటి భార్య చనిపోవడంతో గుగులోత్ యమునను రెండో వివాహం చేసుకొన్నాడు. ఆమె అదే తండాకు చెందిన సునావత్ నందోతో వివాహేతర సంబంధం ఉంది. ఆమె భర్త గుగులోత్ శంకర్‌ను ఇరువురు కలిసి ఈనెల 6న ఇంట్లోనే గొంతు నులిమి హత్య చేశారు. మృతుడు శంకర్ కొడుకు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశామని, తన పినతల్లి యమునపై అనుమానమున్నదని తెలుపగా ఆమెను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. విచారణలో నందుతో వివాహేతర సంబంధం ఉన్నదని, ఇద్దరం కలిసి గొంతు నులిమి హత్య చేసినట్లు ఒప్పుకోగా ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రెంజల్, మే 11 : మండలంలోని దూపల్లి గ్రామంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశామని మాజీ సర్పంచ్ సీహెచ్ బాబన్న ఆదివారం తెలిపారు. ముగ్గురికి రూ. 56 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశామన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

నవీపేట,మే 11: మండల కేంద్రంలో వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై వినయ్ ఆదివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం నిజామాబాద్ మాలపల్లికి చెందిన షేక్ ఖయ్యూం మండల కేంద్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న 29 క్వింటాళ్ల పీడీఎస్ సన్న బియ్యాన్ని టీఎస్ 16 యూసీ 2953 వాహనంలో మహారాష్ట్రకు తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసి పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు, ఈ మేరకు సివిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మహేశ్‌కుమార్‌కు సమాచారం అందించగా పంచనామా చేసినట్లు పేర్కొన్నారు. డ్రైవర్ సోఫియాన్, వాహన యజమాని షేక్ ఖయ్యూం పై కేసు నమోదు చేశామన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం


విద్యార్థినిని సన్మానిస్తున్న పురుషోత్తంశర్మ

నందిపేట్, మే 11 : మండలంలోని బాద్గుణ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. పాఠశాలలో చదివిన 15 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించినందుకు గాను పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన ఉమ్మెడ గ్రామానికి చెందిన పురుషోత్తంశర్మ 15 మందికి రూ. 1,116 నగదు చొప్పున అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మెడ మాజీ సర్పంచ్ పోశెట్టి, బీఆర్ఎస్ నాయకులు భూమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.